

మున్సిపల్ కార్మికుల మే నెల పెండింగ్ వేతనం ఇవ్వాలి

- వేతనం రాకపోవడానికి కారణం అయిన అకౌంటెంట్ పై చర్యలు తీసుకోవాలి
- సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా, వీధుల బహిష్కరించిన కార్మికులు

2 లో

సంగారెడ్డి మెదక్

గురువారం 19 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:10

తుక్కాపూర్ నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

- సునీత లక్ష్మా రెడ్డి

నవంబర్ 18 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లా కుల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ (జీపీ) కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులుతో కలిసి జి పికార్యాలయాన్నిప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు ఉప సర్పంచ్ రవీందర్ పాలకవర్గం గ్రామ ప్రజలు బ్యాండ్ మేళాలతో స్థానిక ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి నీ ఆనందోత్సవాల మధ్య ఘన స్వాగతం పలికారు.

- బ్యాండ్ మేళాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన పాలకవర్గం గ్రామ ప్రజలు



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన పాలన అందించడం, లక్ష్యంగా గ్రామ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

మిగతా 2 లో



ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమాతో ఆర్థిక భరోసా

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి - సంజయ్ జాజు

నవంబర్ 18 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

రాష్ట్రంలోని ప్రతి అర్హత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

మిగతా 2 లో

మహాదేవపల్లిలో అయ్యప్ప సన్నిధాన భవనం ప్రారంభం

- దైవచింతనతోనే మానసిక ప్రశాంతత, జీవితానికి సన్మార్గం: ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

కల్హేర్, నవంబర్ 18, ప్రజాజ్యోతి:



కల్హేర్ మండలం మహదేవపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప సన్నిధాన భవనాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి, ముక్తి, సన్మార్గానికి దైవచింతనే గొప్ప మార్గమని పేర్కొన్నారు. మణికంఠుడి బోధించిన ఆధ్యాత్మిక మార్గంలో ప్రతి ఒక్కరూ తమ జీవితాలను నడిపించుకుంటూ సుఖసంతోషాలతో జీవించాలని భక్తులకు సూచించారు.అయ్యప్ప స్వామి భక్తి భావం, క్రమశిక్షణ, నియమనిష్ఠలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. గ్రామంలో అయ్యప్ప సన్నిధాన భవనం నిర్మించడం అభినందనీయమని, భక్తులకు ఈ భవనం ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు.

మిగతా 2 లో

తుక్కాపూర్ నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మొదటిపేజీ తరువాయి







నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించడం చాలా సంతోషకర విషయం అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేనుశాలువాతో ఘనంగా సన్మానించినగ్రామపంచాయతీ పాలకవర్గం అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు ఉప సర్పంచ్ రవీందర్ పాలకవర్గాన్ని శాలువాలతో సన్మానించి గ్రామపంచాయతీ పాలకవర్గానికి వారి స్థానాల లో కూర్చోబెట్టి గ్రామ ప్రజలకు అన్నివేళలా 24 గంటల పాటు సుఖ సంతోషాల లో ప్రజలతో పాలుపంచుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస చారి, పంచాయతీరాజ్ డి ఈ అమరేశ్వర్, ఏఈ మారుతి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా, మండల యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు, డిసి ఎమ్మెస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, నాయకులు చిట్యాల యాదయ్య, కొమ్ముల యాద గౌడ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పైతర గ్రామ సర్పంచ్ రవితేజ రెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ నరేందర్ రెడ్డి, తుక్కాపూర్ మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం, మాజీ జెడ్పిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, ఎనిగండ్ల గ్రామ సర్పంచ్ లక్ష్మీ పెంటయ్య, కోనాపూర్ సర్పంచ్ మోతుకు నిర్మల మల్లేశం రంగంపేట గ్రామ సర్పంచ్ విజయకుమార్, ఎలుక గంగయ్య, వేమారెడ్డి రంగంపేట గ్రామ పార్టీ అధ్యక్షులు ఉస్కే రాజు , మండల పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని ఘనంగా ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ శుభకార్యంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు సర్పంచ్ ఆంజనేయులు ఈ శుభవేళ మా తుక్కాపూర్ గ్రామ నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే సునీతమ్మకు మండల వ్యాప్తనాయకులకు ప్రజాప్రతినిధులకుకార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మన శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతర సేవ చేస్తాననితెలిపారు.

ఆయాగ్రామాలబాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలి

ఈ సంతోష సమయంలో తుక్కాపూర్ గ్రామంలో మండలాలు చెందిన వివిధ గ్రామాల పేద బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అందజేయడం జరిగింది.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమాతో ఆర్థిక భరోసా

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా 5 లక్షల రూపాయల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పథకం క్రింద ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకోవాలని, కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నట్లయితే ఎవరిని బీమా పరిధిలోకి తీసుకోవాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. కుల, మత, ఆదాయ భేదాలు లేకుండా అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించనున్నందున లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని తెలిపారు. నమోదు ప్రక్రియలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, వార్డుల వారీగా ప్రత్యేక సహాయక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుల వివరాల ఆధారంగా కుటుంబాలను గుర్తించడంతో పాటు, రేషన్ కార్డులలో పేర్లు లేని వారు, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కూడా ప్రత్యేక దరఖాస్తు విధానం ద్వారా నమోదు అవకాశం కల్పించాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి వివరాలు, ఆధార్ ఆధారిత పుట్టిన



తేదీ, కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నందున వారికి అందే వాటాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తుల నమోదు, అవసరమైన సేవలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పథకం అమలుకు జిల్లా అదనపు కలెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని వివరించారు. పథకం విజయవంతంగా అమలు చేసేందుకు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని, మండల స్థాయి అధికారులు, వార్డు అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన ఎస్ఓపిపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపాలిటీలకు ప్రత్యేక లాగిన్ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి నమోదు శిబిరంలో ఇంటర్నెట్ కనెక్షన్, ప్రింటర్, స్కానర్ వంటి అవసరమైన సాంకేతిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని గ్రామాలలో శిబిరాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, గ్రామాలలో ముందుగా నింపిన దరఖాస్తు ఫారాలను శిబిరాలలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి అర్హత కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించి, ఎవరూ మిగిలిపోకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , ముఖ్య ప్రణాళికా అధికారి సురేష్ , ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల మే నెల పెండింగ్ వేతనం ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి

జహీరాబాద్, నవంబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్)

మున్సిపల్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మే నెల వేతనం వెంటనే ఇవ్వాలని, వేతనాలు రాకపోవడానికి కారణం అయిన అకౌంటెంట్ పై చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ముందు ధర్నా, నిర్వహించి విధులను బహిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ కు మే నెల వేతనం ఇప్పటి వరకు రాక పోవడం, ఇప్పటి వరకు అనేక సార్లు అధికారులకు విన్నవించి నా పట్టించుకోకపోవడం సరైనది కాదని తక్షణమే వేతనాలు చెల్లించాలని, వేతనాలు రాకపోవడానికి కారణం అయిన అకౌంటెంట్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ లో నిధులు లేవని ఎస్ టి ఓ ద్వారా వేసిన చెక్ ఇప్పటి వరకూ క్లియర్ కాకపోవడంతో ఆ చెక్ క్యాన్సల్ చేసి మున్సిపల్ నుండే ఇస్తామని అధికారులు చాలా సార్లు చెప్పినా ఇప్పటి వరకూ అలా చేయకపోవడంతో వేతనం రావడం లేదు. ఇందుకు మున్సిపల్ అకౌంటెంట్ కారణమని అకౌంట్ పై చర్యలు తీసుకోవాలని, వెంటనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆందోళన చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ (సిఐటియు) నాయకులు సంజీవ్, యశోదమ్మ, మోహన్, సిద్దమ్మ, కాంతమ్మ, పాండు, తుకారాం ,చంటి, అంబదాస్ తది తరులున్నారు.

మహదేవపల్లిలో అయ్యప్ప సన్నిధాన భవనం ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

అనంతరం సన్నిధానంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ వినోద్ పాటిల్, మహదేవపల్లి సర్పంచ్ నాగధర్ లక్ష్మి పోచయ్య, కల్హేర్ సర్పంచ్ కోడి గంగారం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేనూరి భాస్కర్ సెట్. గంగాధర్. సెట్.అనిల్ కుమార్, యువ నాయకుడు మ ల్లాడ్డి తుకారం, నారాయణ, ఎర్ర రవి, పలువురు సర్పంచులు, మండల కాంగ్రెస్ నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

శీతాకాలంలో పొగమంచు పట్ల అప్రమత్తంగా ఉండాలి

- వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

నవంబర్ 18 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లా పరిధిలో శీతాకాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉదయం, రాత్రి వేళల్లో రహదారులపై పొగమంచు ఏర్పడుతోంది. దీంతో ఎదురుగా, ముందు ప్రయాణిస్తున్న వాహనాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. ఈ నేపథ్యంలో వాహన
దారులు అప్రమత్తంగా ఉంటూ, తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ద్విచక్ర వాహనదారులు పాటించాల్సిన జాగ్రత్తలు:

1. ఐఎస్ఐ గుర్తింపు కలిగిన హెల్మెట్‌ను స్పష్టమైన (గ్లాస్) వైజర్‌తో తప్పనిసరిగా ధరించాలి. 2. హైబీమ్ లైట్లకు బదు3. లుగా లోబీమ్ లైట్లను ఉపయోగించాలి. 3. వాహన వేగాన్నితగ్గించి,4. ముందున్న వాహనానికి తగినంత దూరం పాటించాలి. 4. రిఫ్లెక్టివ్ జాకెట్లు, రిఫ్లెక్టివ్ స్టిక్కర్లుఉపయోగించాలి5. అకస్మాత్తుగా బ్రేకులు వేయకూడదు.రహదారి తడిగా ఉన్నప్పుడు వాహనం స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది. 6.మలుపులుతిరిగేముందుఇండికేటర్లు వేయాలి. 7 పొగమంచు ఎక్కువగా ఉండే తెల్లవారు జాము రాత్రి వేళల్లో అత్యవసరమైతే తప్ప ప్రయాణాలునివారించాలి. 8. చలి నుంచి రక్షణతో9. పాటు వాహనంపై నియంత్రణ కోసం గ్లౌవ్స్ ధరించాలి.
ఫోర్ వీలర్ వాహనదారులు పాటించాల్సిన జాగ్రత్తలు: 1. ఫాగ్ ల్యాంప్స్ లేదా లోబీమ్ హెడ్‌లైట్లను మాత్రమే ఉపయోగించాలి. 2. వాహన వేగాన్ని తగ్గించి నెమ్మదిగా, అప్రమత్తంగా నడపాలి. 3. ముందున్నవాహనానికి సాధారణంకంటేఎక్కువ దూరం పాటించాలి. 4. విండ్‌షీల్డ్‌పై ఆవిరి పేరుకుపోకుండా డిఫాగర్ ఉపయోగించాలి. 5. పొగమంచులో హజార్డ్ లైట్లను నిరంతరం ఉపయోగించకుండా, అవసరమైనప్పుడు మాత్రమే వినియోగించాలి. 6. పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు, మలుపుల వద్ద ఓవర్‌టేక్ చేయకూడదు. 7. రహదారిపై లేన్ మార్కింగ్‌లు, రిఫ్లెక్టర్లను గమనిస్తూ ప్రయాణించాలి. 8. ప్రయాణానికి ముందు వైపర్లు, లైట్లు, బ్రేకులు సక్రమంగా పనిచేస్తున్నాయో తనిఖీ చేసుకోవాలి. 9. అకస్మాత్తుగా బ్రేకులు వేయడం, వేగంగా మలుపులు తిరగడం చేయకూడదు.

వాహనదారులందరికీ సాధారణ సూచనలు:

- ప్రయాణానికి ముందుగానే బయలుదేరాలి. తొందరపాటు ప్రయాణాలు చేయకూడదు.- వాహన హెడ్‌లైట్లు, అద్దాలు శుభ్రంగా ఉంచుకోవాలి.- ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతా సూచనలు తప్పనిసరిగా పాటించాలి.- పొగమంచు కారణంగా రహదారి కనిపించని పరిస్థితుల్లో సురక్షితమైన ప్రదేశంలో వాహనాన్ని నిలిపి, పరిస్థితులు మెరుగుపడిన తర్వాత ప్రయాణం కొనసాగించాలి.- మద్యం సేవించి వాహనాలు నడప- కూడదు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించ కూడదు.శీతాకాలంలో పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రయాణాన్ని సురక్షితంగా కొనసాగించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు.



చిన్న ఘనపూర్‌లో ముగ్గురికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ.....

– లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసిన సర్పంచ్ మధుసూదన్ రెడ్డి.....

కొల్చారం, నవంబర్18(ప్రజా జ్యోతి)

పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను బుధవారం పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మాజీ ఎంపీటీసీ వడ్ల లక్ష్మీపతి పాల్గొని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన కుంటి సప్న, నున్సావత్ సాలి, చాకలి కృష్ణలకు సర్పంచ్, ఉపసర్పంచ్ చేతుల మీదుగా మంజూరు పత్రాలను అందించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి నిర్మాణాన్ని చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు ఎంతో ముఖ్యమని, సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా గ్రామపంచాయతీ పాలకవర్గం కృషి చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తమకు అవకాశం కల్పించి మంజూరు పత్రాలు అందజేయడంపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



చిన్న ఘనపూర్‌లో 47 మందికి నూతన పింఛన్ల పంపిణీ

- అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.....- సర్పంచ్ మధుసూదన్ రెడ్డినూతన

పింఛన్లు పొందిన మహిళల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.....









కొల్చారం, నవంబర్18(ప్రజా జ్యోతి)

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని చిన్న ఘనపూర్ గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి అన్నారు. కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామంలో బుధవారం నూతనంగా మంజూరైన 47 పింఛన్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కొత్తగా పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వ్యక్తమైంది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వడ్ల లక్ష్మీపతి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు హాజరై లబ్ధిదారులకు నూతన పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యమే పేదల రాజ్యమని, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి నెలా అందే పింఛన్‌తో వారి రోజువారీ అవసరాలకు ఆర్థికంగా కొంత అండ లభిస్తుందని తెలిపారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పాలకవర్గం కృషి చేస్తుందని వెల్లడించారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

- సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఘన సన్మానం...

నూతనంగా పింఛన్లు పొందిన లబ్ధిదారులు గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలును శాలువాలతో ఘనంగా సన్మానించారు. తమకు పింఛన్లు మంజూరు కావడానికి సహకరించిన గ్రామ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం....

నూతనంగా పింఛన్లు మంజూరు కావడంతో మహిళా లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్, పాలకవర్గం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పింఛన్ల మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింలు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వడ్ల లక్ష్మీపతి, వార్డు సభ్యులు స్వరూప ప్రకాష్, సుమలత విజయ్, మంద దుర్గమ్మ జగన్, జింకి వినీత్, ఎరుకల యాకోబు, అశోక్, ఎరుకల అనిత బాలు, మంజుల సిద్ధి రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్, గ్రామ ప్రజలు, నూతన పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆధ్వర్యంలో,

- "చలో సిద్దిపేట్

- స్వచ్ఛందంగా కదులుదాం!

సభను విజయవంతం చేద్దాం"



నవంబర్ 18 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి:

గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి సిద్దిపేట వస్తున్నందున ఈ బహిరంగ సభను జయప్రదం చేయడానికి మన మెదక్ పట్టణంలోని ప్రతి వార్డు నుంచి కూడా బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది.కావున మున్సిపల్ చైర్ పర్సన్ ,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ చైర్మన్లు మాజీ వైస్ చైర్మన్ లు ,మాజీ కౌన్సిలర్ లు,కోషన్ సభ్యులు, యువజన, మహిళా అన్ని రకాల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రతి ఒక్కరూ హాజరు కాగలరని కోరుచున్నాము.

ఖేలో ఇండియా నేషనల్ యూత్ గేమ్స్ - 2026

- లోగో, మస్కట్ గోడ పత్రికలను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రతిమసింగ్,

నవంబర్18 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరుగనున్న 8వ ఎడిషన్ ఖేలో ఇండియా నేషనల్ యూత్ గేమ్స్ - 2026 లోగో, మస్కట్ గోడ పత్రికలను అడిషనల్ కలెక్టర్ నగేష్ తో కలిసి బుధవారం రోజున కలెక్టర్ ప్రతిమాసింగ్ కలెక్టరేట్ వీడియో సమావేశ హాలులో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూడిసెంబర్ 11 నుండి 22 వరకు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ తో పాటు వరంగల్, నిజామాబాదు, ఖమ్మం, మహబూబ్నగర్, కరీంనగర్ పట్టణాలలో జాతీయ యువజన క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మన రాష్ట్రం లో నిర్వహిస్తున్న జాతీయ క్రీడలకు జిల్లాలోని యువత, క్రీడాకారులకు అవగాహన కల్పించడానికి, విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. క్రీడలకు సంబందించిన లోగో మరియు మస్కట్ లను జిల్లాలోని క్రీడా



ప్రాంగణాలు, బస్సు స్టాండ్స్ వద్ద, రైల్వే స్టేషన్ తో పాటు ప్రధాన కూడళ్ళలో కటౌట్లు, బ్యానర్లు, పోస్టర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రమేష్ గంగాల, ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని నీలిమ, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి సురేష్, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్రరాజు, అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ రంగాచారి , ఈడియం సందీప్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాలపై రైతులకు అవగాహన..

పిల్లుట్లలో గ్రామసభ

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 18:

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామ పంచాయతీలో ఎల్‌నినో ప్రభావాలు,వ్యవసాయంపై వాటి ప్రభావం,నీటి సంరక్షణపై గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి ప్రతాప్ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు రైతులకు ఎల్‌నినో ప్రభావాలపై ముందస్తు అవగాహన కల్పించారు. ఎల్‌నినో కారణంగా వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు,వర్షపాతం తగ్గే అవకాశం,వ్యవసాయ రంగంపై పడే ప్రభావం,పంటలకు కలిగే నష్టాల గురించి వివరించారు. రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ పంటలను సంరక్షించుకోవాలని సూచించారు. అనంతరం నీటి సంరక్షణపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మి గ్రామ ప్రజలతో నీటి పొదుపుపై ప్రతిజ్ఞ చేయించారు. నీటి ఆవశ్యకతను వివరిస్తూ ప్రతి ఒక్కరూ నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని పిలుపునిచ్చారు.కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రైతులకు పంట పొలాలను సంరక్షించుకునే విధానాలు,వ్యవసాయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.అనంతరం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల వద్ద సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణానికి,మహిళా సంఘ భవనం (వీఓ భవనం) సమీపంలో సీసీసీ కాంప్లెక్స్ నిర్మాణానికి ముగ్గు వేసి స్థలాలను గుర్తించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటలక్ష్మమ్మ,డివిజనల్ పంచాయతీ అధికారి సురేష్ బాబు,మండల వ్యవసాయ అధికారి లావణ్య,మండల పంచాయతీ అధికారి






తిరుపతిరెడ్డి,ఏపీఓ అనిల్,పంచాయతీ కార్యదర్శి నాగేష్,వివిధ శాఖల అధికారులు,గ్రామ ప్రజలు,రైతులు పాల్గొన్నారు.

జిల్లా రెడ్డి జాగృతి యువజన విభాగం అధ్యక్షుడిగా గడ్డం రాకేష్ రెడ్డి

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 18:

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గడ్డం రాకేష్ రెడ్డి జిల్లా రెడ్డి జాగృతి యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులయ్యారు.ఈ మేరకు రెడ్డి జాగృతి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు బుట్టెం గారి మాధవరెడ్డి,రాష్ట్ర వ్యవస్థాపక సభ్యుడు నీరుడు దయాకర్ రెడ్డి,జాతీయ అధ్యక్షుడు ఎద్ద ఉప్పల్ రెడ్డి,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు ఎలిటం సతీష్ రెడ్డిలు బుధవారం గడ్డం రాకేష్ రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గడ్డం రాకేష్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన గోమారం గ్రామ రెడ్డి సంఘం పెద్దలు మాధవరెడ్డి, దొంతి రెడ్డి నరసింహారెడ్డి,సుధీర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,దొంతి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి,ప్రణీత్ రెడ్డి,దొంతి రెడ్డి శ్రీధర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని,మెదక్ జిల్లాలో రెడ్డి జాగృతిని మరింత బలోపేతం చేసేందుకు యువతను సమన్వయం చేసుకుంటూ తన వంతు కృషి చేస్తానని రాకేష్ రెడ్డి పేర్కొన్నారు.



ఇందిరమ్మ జీవిత బీమా పథకం క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలి

- ప్రజలకు అవగాహన కల్పించాలి- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు

- అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కవరేజీ

- 18 నుంచి 59 సంవత్సరాల వయసు కలిగిన కుటుంబ సభ్యుల్లో ఒకరికి మాత్రమే బీమా వర్తింపు

- ప్రత్యేక కౌంటర్లు, హెల్ప్‌డెస్క్‌ల ద్వారా పక్కాగా దరఖాస్తుల నమోదు- కలెక్టర్ ప్రతిమా సింగ్







నవంబర్ 18 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత జిల్లా అధికారులతో పాటు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్.. పథకం అమలు, దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియ, ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కవరేజీ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన సభ్యుల్లో ఒకరికి మాత్రమే బీమా వర్తిస్తుందని స్పష్టం చేశారు.

లికుటుంబ వివరాల నమోదు పక్కాగా ఉండాలి

రేషన్ కార్డులు కలిగిన కుటుంబాల వివరాలు ఇప్పటికే అందుబాటులో ఉన్న డేటా ఆధారంగా ప్రీ-ఫిల్డ్ ఫారమ్‌ల రూపంలో ఉంటాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన వివరాలను పూర్తిచేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదు అనంతరం ప్రింట్ అవుట్ తీసుకొని లబ్ధిదారుల సంతకాలు సేకరించి హార్డ్ కాపీలను భద్రపరచాలని ఆదేశించారు.

రేషన్ కార్డులు లేని కుటుంబాల వివరాలను ప్రత్యేక ఫారమ్‌ల ద్వారా సేకరించి, అర్హతలను పరిశీలించిన అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

ఆధార్ ధ్రువీకరణలో అప్రమత్తంగా ఉండాలి

దరఖాస్తుల నమోదుకు ఆధార్ ఆధారిత ఓటీపీతో పాటు బయోమెట్రిక్ ధ్రువీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ప్రతి క్యాంపులో బయోమెట్రిక్ పరికరాలు, కంప్యూటర్లు, ప్రింటర్లు అందుబాటులో ఉంచడంతో పాటు ముందుగానే వాటి పనితీరును పరిశీలించాలని ఆదేశించారు. ఆధార్ కార్డు ప్రతిపై సంబంధిత లబ్ధిదారుడి సంతకం తీసుకోవాలని స్పష్టం చేశారు.

నామినీ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి

జీవిత బీమా పథకంలో నామినీ వివరాలు అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. లబ్ధిదారులు ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా పేర్కొన్నప్పుడు వారికి కేటాయించే వాటాల మొత్తం 100 శాతం ఉండేలా చూడాలని సూచించారు. మైనర్లను నామినీలుగా పేర్కొన్న సందర్భంలో నిబంధనల ప్రకారం గార్డియన్ వివరాలను కూడా నమోదు చేయాలని ఆదేశించారు.

ప్రత్యేక క్యాంపులలో కౌంటర్ల ద్వారా దరఖాస్తుల స్వీకరణ

ప్రజలు తమ నివాస ప్రాంతానికి కేటాయించిన ప్రత్యేక కౌంటర్లలోనే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒకే కుటుంబం నుంచి వేర్వేరు ప్రాంతాల్లో దరఖాస్తులు నమోదుకాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధిక జనాభా ఉన్న గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మేరకు అదనపు కౌంటర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

ప్రత్యేక కౌంటర్లకు వచ్చే ప్రజలకు తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల నమోదు ప్రక్రియపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించి, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలన్నారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నమోదు చేసేందుకు ప్రత్యేక రిజిస్టర్లు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ, మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా స్థాయిల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, వివిధ మండలాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన లబ్ధిదారులందరికీ పథకం ప్రయోజనం అందేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో పాటిస్తూ, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా దరఖాస్తుల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, ముఖ్య ప్రణాళిక అధికారి సురేష్, ఈడియం సందీప్ డిపిఓయాదయ్య, ,,మున్సిపల్ కమిషనర్స్ వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు, తదితరులు పాల్గొన్నారు .

సదర్ ఉత్సవాలకు మాజీ ఉపసభాపతి పద్మా దేవేందర్‌రెడ్డికి ఆహ్వానం



నవంబర్ 18 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ఈ నెల 21వ తేదీన మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదర్ ఉత్సవాలకు హాజరు కావాల్సిందిగా మాజీ ఉపసభాపతి పద్మా దేవేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లో యాదవ సంఘం సభ్యులుమర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆమెకు అందజేసి, కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు లక్ష్మణ్ యాదవ్, మల్లేష్ యాదవ్, ప్రసాద్ యాదవ్, విప్లవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అండగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్

'చదువుకో తెలంగాణ'పోస్టర్ ఆవిష్కరణ

- అదనపు కలెక్టర్ నగేష్

నవంబర్ 18 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన 'చదువుకో తెలంగాణ' కార్యక్రమంను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోశ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చదువుకో తెలంగాణ'పోస్టర్ అదనపు కలెక్టర్ నగేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు వివరించారు.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'చదువుకో తెలంగాణ' కార్యక్రమంలో ఈ పథకం కింద నియోజకవర్గ స్థాయి టాపర్‌కు రూ.1 లక్ష, జిల్లా స్థాయి టాపర్‌కు రూ.2 లక్షలు, రాష్ట్ర స్థాయి మొదటి టాపర్‌కు రూ.5 లక్షలు, రెండో టాపర్‌కు రూ.3 లక్షల నగదు పురస్కారాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ బ్రాంచ్ మేనేజర్ రత్నాకర్, వి రాజేంద్రప్రసాద్, కృష్ణ ,శ్రీకాంత్ రవికుమార్, గుండు రమేష్ నిరంజన్ ఆకుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన మెదక్ ఆర్డీఓ



నవంబర్ 18 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ ఆర్డీఓకార్యాలయంలో రాజ కీయ పార్టీల ప్రతినిధులతో సమా వేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మెదక్ ఆర్డీఓ మరియు ఈఆర్ డా. కె. రమాదేవి పాల్గొని, భారత ఎన్నికల సంఘం (ఈ సి ఐ) సర్-2026 కార్య క్రమానికి సంబంధించి 17 నవంబర్ 2026న జారీ చేసిన తాజా రీ-షెడ్యూల్ వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ఈ సందర్భంగా సవరించిన సర్-2026 షెడ్యూల్ ప్రకారం చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు తెలియజేశారు. ఓటర్ల రీ-వెరిఫికేషన్ షెడ్యూల్ గురించి వివరిస్తూ ఏ ఎస్ డి ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాల జనరేషన్, ప్రింటింగ్ 18 నవంబర్ 2026 లోపు ఫారాల పంపిణీ మరియు సేకరణ 18 మిలియన్లు 30 మిలియన్లు 2026 వరకు ఉంటుందన్నారు.సేకరించిన ఫారాల పరిష్కారం10 డిసెంబర్ 2026 లోపుపూర్తిచేయాలన్నారు. ఎస్ ఐ ఆర్-2026 సవరించిన షెడ్యూల్:కార్యక్రమంగడువు తేదీ గురించి తెలియజేస్తూక్లెయిమ్స్ మరియు అభ్యంతరాల పరిష్కారం, నోటీసుల విచారణ15 డిసెంబర్ 2026 వరకు పూర్తి చేయాలన్నారు.తుది ఓటరు జాబితా ప్రచురణ 22 డిసెంబర్ 2026 వరకు ఉంటుందన్నారుఅదేవిధంగా ఫారం-6, ఫారం-7, ఫారం-8లకు సంబంధించి అందిన దరఖాస్తుల సంఖ్య, వాటి పరిష్కార స్థితిగతులు, పెండింగ్లో ఉన్న దరఖాస్తుల వివరాలను సమీక్షించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ఓటర్లకు జారీ చేసిన నోటీసుల పంపిణీ, విచారణ మరియు నోటీసుల పరిష్కార ప్రక్రియపై కూడా సమగ్రంగా చర్చించారు. ఏ ఎస్ డి డి కేటగిరీలో ఉన్న ఓటర్లకు మరో అవకాశం కల్పించే ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ వారాల పంపిణీ, సేకరణ మరియు పరిష్కారాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని వివరించారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ ఆర్ ఐ-2026 కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేయూత....

- వైద్య ఖర్చుల కోసం రూ మూడు లక్షల 25 వేలు రూపాయల ఎల్ఓసీ మంజూరు.....

కొల్చారం, నవంబర్ 18(ప్రజా జ్యోతి)

ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అండగా నిలిచారు. కుల్చారం మండలం వరిగుంతం గ్రామానికి చెందిన మంగలి నర్సమ్మ కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3,25,000 (మూడు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు) విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించారు. వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నర్సమ్మ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి స్పందించి, వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసీ మంజూరుకు కృషి చేశారు.ఈ ఆర్థిక సహాయం ద్వారా బాధిత కుటుంబానికి వైద్య చికిత్స విషయంలో కొంత ఆర్థిక భారం తగ్గనుంది. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి వైద్య ఖర్చుల కోసం రూ.3.25 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించడంపై కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం, పేద కుటుంబాలకు వైద్య సహాయం అందించడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రజాసేవకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



ఎనిమిది గంటల్లోనే ట్రాక్టర్ చోరీ కేసు ఛేదించిన పోలీసులు

- చోరీకి గురైన ట్రాక్టర్ స్వాధీనం

-- నిందితుడి అరెస్ట్, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు

రాయికోడ్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి):

ట్రాక్టర్ చోరీ కేసును స్థానిక పోలీసులు కేవలం ఎనిమిది గంటల్లోనే ఛేదించారు. చోరీకి గురైన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, నేరానికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.వివరాల్లోకి వెళితే.. రాయికోడ్ గ్రామానికి చెందిన హల్బెర్గె చంద్రశేఖర్ తండ్రి శివప్పకు చెందిన మహీంద్రా యువ 575 మోడల్ ఎరుపు రంగు ట్రాక్టర్ (నంబర్ ూ17 4674)ను నవంబర్ 16వ తేదీ రాత్రి ఇంటి ముందు పార్కింగ్ చేశారు. అయితే గుర్తుతెలియని వ్యక్తులు ఆ ట్రాక్టర్‌ను అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నవంబర్ 17న రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ట్రాక్టర్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు నవంబర్ 17వ తేదీ రాత్రి సుమారు 11:30 గంటలకు మెదక్ జిల్లా టేక్మాల్ మండలం నారాయణరావుపేట సమీపంలోని తండా వద్ద చోరీకి గురైన ట్రాక్టర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీకి పాల్పడిన మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తీరత్ ఠాకూర్ (తండ్రి సైనీ ఠాకూర్)ను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.చోరీ జరిగినట్లు ఫిర్యాదు అందిన అనంతరం వేగంగా స్పందించి, ఎనిమిది గంటల్లోపే కేసును ఛేదించి ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితుడిని పట్టుకున్న పోలీసు సిబ్బందిని స్టేషన్ హౌస్ ఆఫీసర్ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ చైతన్య కిరణ్ మాట్లాడుతూ.. ప్రజలు తమ వాహనాలను పార్కింగ్ చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



టివైజెఎఫ్ తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియామక పత్రాలు

- అడిషనల్ కలెక్టర్ చేతుల మీదట అందజేత

జహీరాబాద్, నవంబర్ 18(ప్రజా జ్యోతి న్యూస్)

టివైజెఎఫ్ తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా. తనుగుల జితేందర్ రావు ఆదేశాల మేరకు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మెహబూబ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ పాండు చేతుల మీదగా టివైజెఎఫ్ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అంద జేయడం జరిగింది..ఈ సందర్భంగా టివైజెఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ నియామక పత్రాలు తీసుకున్న ప్రతి టివైజెఎఫ్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ యూనియన్ బలోపేతానికి అందరూ కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మన యూనియన్ రాష్ట్ర నాయకులు చాంబర్స్ కమిటీ చైర్మన్ పి.వి.ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షులు డా. తనుగుల జితేందర్ రావు కృషి చేస్తున్నా రని వారికి మన సంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు అందరం కూడా సహకరిస్తూ యూనియన్ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు..ఈ కార్యక్రమంలో టివైజెఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు జగత్ కృష్ణ, టివైజిఎఫ్ స్టేట్ ఆర్గనైజర్ పి వి భైరవన్ శర్మ లక్ష్మణ్, మహమ్మద్ ఇమ్రాన్, టీజేవైఎఫ్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, సంగారెడ్డి జిల్లా కమిటీ సంగారెడ్డి అధ్యక్షుడు సంతోష్ కుమార్ జిల్లా ఎక్సీక్యూట్ మెంబర్ సుదర్శన్ గౌడ్ భానుప్రియ. సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం, ప్రవీణ్ కుమార్ అబూబకర్ మిర్జా అన్వర్ బేగ్ మమ్మద్ కలీం, నరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.





మొగుడంపల్లి మండల లబ్ధిదారులకు చేయూత పింఛన్ల పత్రాలను పంపిణీ

- మాజీ మంత్రివర్యులు

జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్

జహీరాబాద్, నవంబర్ 18

(ప్రజా జ్యోతి న్యూస్)

మొగుడంపల్లి మండల కేంద్రంలోని అజాన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మొగుడంపల్లి మండలానికి మంజూరైన నూతన చేయూత పెన్షన్ పత్రాలను లిమాజీ మంత్రివర్యులు డా॥ఎ.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని,అర్హులైన లబ్ధిదారులకు 'చేయూత' పింఛన్ల పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా॥ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎనుముల.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా విప్లవాత్మక చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు. అందులో భాగంగానే చేయూత పింఛన్ల వంటి అన్ని సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకునేరుగా అందిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, సీడీసీ చైర్మెన్ ముబీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, మండల అధ్యక్షులు పవన్ రాథోడ్, మాజీ మండల అధ్యక్షులు మాక్సూద్ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు కండే.నర్సింలు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, మండల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





రోడ్డు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్న డీసీసీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో క్షేమంగా ఉన్నా.. ఆందోళన చెందవద్దని వెల్లడి

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

బొడ్మట్‌పల్లి క్రాస్ రోడ్డు సమీపంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు.ఈరోజు ఆయన కారులో ప్రయాణిస్తున్న సమయంలో ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం కారణంగా కారు అదుపుతప్పి జాతీయ రహదారి పక్కన ఉన్న లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనతో కొంతసేపు ఆందోళన నెలకొంది.అయితే అదృష్టవశాత్తు, భగవంతుడి కృపతో తనకు ఎలాంటి గాయాలు కాలేదని, తాను పూర్తి క్షేమంగా, సురక్షితంగా ఉన్నానని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.ప్రమాద విషయం తెలుసుకుని ఆందోళన చెందుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆశీస్సులు, అభిమానమే తనకు కొండంత అండగా ఉన్నాయని పేర్కొన్నారు.



మునిసిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల్ని పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు విఫలం

- ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి కె నర్సింలు ఆరోపణ.







జహీరాబాద్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)

మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి కే నర్సింలు కార్మికుల ఉద్దేశించి ప్రసంగిస్తూ మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్క రించడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సంస్థలకు చెల్లించవలసిన తొమ్మిది నెలల పీఎఫ్ డబ్బులు ప్రతి నెల కార్మికుల వేతనం నుండి కటింగ్ చేస్తున్నడబ్బులుఏమయ్యాయి అని పిఎఫ్ సంస్థలకు ఎందుకు చెల్లించడం లేదో అధికారులు చెప్పాలని అన్నారు. మార్చి 2026 వరకు గతంలో పీఎఫ్ డబ్బులు ఈఎస్ఐ డబ్బులు చెల్లించారు. ఏప్రిల్ నుంచి ఇంత వరకు పిఎఫ్ డబ్బులు ఎందుకు జమ చేయడం లేదు చెప్పాలన అన్నారు. అదే విధంగా మేనెల 2026 మాసంకు సంబంధించి న కార్మికుల వేతనం యొక్క చెక్కు ఎస్ టి ఓ కు పంపారు. కానీ అక్కడ వారు ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో ఆ యొక్క చెక్కు ఆగింది అది క్యాన్సల్ ఐతేగాని వేరే చెక్కు రాయడానికి వీలు లేదు అని ఎస్టీఓ అధికారులు చెప్పడం జరిగింది హైదరాబాద్ వెళ్లి దీని విషయమై సెక్రటేరియట్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అధికారికి కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆ యొక్క చేక్ క్యాన్సల్ అయినా చేయండి లేకపోతే పాస్ అన్న చేయండి అని ఫైనాన్స్ డిపార్ట్మెంట్ సెక్రటరీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేమో ఇప్పుడు చెక్ క్యాన్సల్ అయ్యి ఎస్ టి ఓ కి వచ్చింది. ఇప్పుడేమో మునిసిపల్ అధికారులకు చెక్కు క్యాన్సిల్ అయింది కదా అని అడగడం జరిగింది. ఇప్పుడేమో మున్సిపల్ అధికారులు డబ్బులు లేవని చెప్పడం సమంజసం కాదని అన్నారు. అదేవిధంగా కార్మికులకు సంబంధించిన పిఎఫ్ మరియు ఈఎస్ఐ 9 నెలల డబ్బులు ఆ యొక్క సంస్థ లకు చెల్లించలేదు వాటి విషయ మై బుధవారం రోజు మున్సిపల్ కార్యాలయ నికి వెళితే అక్కడ అధికారులు ఎవరు కూడా స్పందించక పోవడంతో కార్మికులతో మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐటియుసి యూని యన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అక్కడ అధికారులు ఎవరు కూడా స్పందించకపోవడంతో ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని అందరూ కార్మికులు ధర్నా ముగించుకుని వెళ్లడం జరిగింది రేపు గురువారం రోజు ఈ యొక్క విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లాలని అందరూ కార్మికు లు నిర్ణయించడం జరిగింది. రేపు కూడా వాటర్ సప్లై కార్మికులు సెనిటేషన్ కార్మికులు ఎలక్ట్రిషన్ కార్మికులు విధులు బహిష్కరించి జిల్లా కలెక్టర్ కార్యా లయానికి వెళ్లడం జరుగుతుందని ఒక ప్రకటన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్. అజయ్. కుమార్. నర్సింలు. మల్లేశం. గౌస్. సురేష్. దత్తు రెడ్డి. శంకర్. ముజీబ్. నరేష్. రమేష్. షాకీర్ బసవరాజ్. మారుతి. తదితరులు పాల్గొన్నారు.

వికలాంగురాలికి చేయూత పింఛన్ అర్హత పత్రం అందజేత

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: సర్పంచ్ కోడి గంగారం



కల్వేర్, నవంబర్ 18, ప్రజాజ్యోతి:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత సంక్షేమ పింఛన్ల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు కల్వేర్ గ్రామ సర్పంచ్ కోడి గంగారం తెలిపారు.కల్వేర్ మండల కేంద్రానికి చెందిన వికలాంగురాలు గూల అనూషకు చేయూత ఆసరా పింఛన్ మంజూరైన సందర్భంగా బుధవారం ఆమె నివాసానికి వెళ్లి సర్పంచ్ కోడి గంగారం, వార్డు సభ్యులు కేశిగొండ, జనార్ధన్ గౌడ్, సంజీవులు కలిసి పింఛన్ అర్హత పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోడి గంగారం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలు, దివ్యాంగులు, వృద్ధులు, ఇతర నిరుపేద వర్గాలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులుగా తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని పేర్కొన్నారు.పింఛన్ అర్హత పత్రం అందుకున్న గూల సత్యవ్వ మాట్లాడుతూ.. తమలాంటి దివ్యాంగులను గుర్తించి ప్రభుత్వం చేయూత పింఛన్ మంజూరు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనకు పింఛన్ మంజూరయ్యేందుకు సహకరించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, సంబంధిత ఉన్నతాధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధులు స్వయంగా ఇంటికి వచ్చి అర్హత పత్రం అందజేయడం ఆనందంగా ఉందని, తన చిరకాల కోరిక నెరవేరిందని భావోద్వేగంతో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

వర్ధంతి, శారీ ఫంక్షన్‌లో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి

కుటుంబ సభ్యులను పరామర్శించి, చిన్నారిని ఆశీర్వదించిన నాయకులు

కల్హేర్, నవంబర్ 18, ప్రజాజ్యోతి:



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం సోమార్పేట్ గ్రామానికి చెందిన పట్లోళ్ల లక్ష్మారెడ్డి తల్లి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో కల్హేర్ మండలం మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొనింటి జైల్ శాంతమ్మ మనుమరాలి శారీ ఫంక్షన్‌కు హాజరైన మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ రెండు కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా కోఆప్షన్ సభ్యులు అలీ, కృష్ణాపూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ రాములు, తిరుపతిరెడ్డి టీచర్, మాజీ వార్డు సభ్యుడు భూమయ్య, ప్రకాష్, కొనింటి శాంతమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతకు ప్రోత్సాహం

వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన లయన్స్ క్లబ్ సభ్యులు

వట్పల్లి, నవంబర్ 18, (ప్రజాజ్యోతి):



బాలల్లో సృజనాత్మకతను, రచనా నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వట్పల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్పీహెచ్ఎస్ వాట్పల్లి పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఈ పోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన భార్గవి మొదటి బహుమతి, ముస్కాన్ రెండో బహుమతి సాధించారు. విజేతలకు లయన్స్ క్లబ్ సభ్యులు మెమెంటోలను అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

బాలల సభ.. పెద్దలకు ఆశ్చర్యం..!

చిన్నారుల ధైర్యానికి పెద్దల ముచ్చట..!

చిన్నారుల మాటలతో మార్మోగిన జీర్లపల్లి..!

బాలల గ్రామ సభకు విశేష స్పందన

ఝరాసంగం నవంబర్ 18 (ప్రజాజ్యోతి)

ఝరాసంగం మండలం జీర్లపల్లి గ్రామం బుధవారం చిన్నారుల సందడితో మార్మోగింది. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల గ్రామ సభకు విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.సభలో చిన్నారులు తమ పాఠశాలకు కావాల్సిన అవసరాలను, తమ సమస్యలను, సూచనలను ఎంతో ధైర్యంగా, చక్కగా చెప్పారు. వారి మాటలు విన్న పెద్దలు ముచ్చటపడ్డారు.ఈ సందర్భంగా విద్యార్థుల హక్కులు, బాధ్యతలపై, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరంగా అవగాహన కల్పించారు. పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమరేశ్వరి శివమణి, సీనియర్ నాయకులు బాగారెడ్డి వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ రాజశేఖర్, చి. రాజు, కిష్టయ్య, వార్డు సభ్యులు చి. సుజాత, బొబ్బిలిగామ లలితమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ రాంచందర్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు. చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి సభలు ఎంతో ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.



పెన్షన్ పత్రాల పంపిణీ చేసిన సర్పంచ్ అమరేశ్వరి శివమణి.!

ఝరాసంగం నవంబర్ 18 (ప్రజాజ్యోతి)

మండల పరిధిలోని జీర్లపల్లి గ్రామంలో బుధవారం సందడి నెలకొంది. నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పెన్షన్ మంజూరు పత్రాలను ఘనంగా అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ అమరేశ్వరి శివమణి, సీనియర్ నాయకులు బాగారెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజశేఖర్, చి. రాజు, కిష్టయ్య, వార్డు సభ్యులు చి. సుజాత, బొబ్బిలిగామ లలితమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ రాంచందర్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.అదే విధంగా గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కలగడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. పెన్షన్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



